లబ్ధిదారులకు అందని 'రేషన్'

- 'పైలెట్' గ్రామాల్లో నూతన రేషన్‌కార్డులు మంజూరు
- నగం కుటుంబాలకు పైగా అందని బియ్యం
- ఆందోళన చెందుతున్న కార్డుదారులు

చిట్యాల : సంక్షేమ పథకాల అమలుకు పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన గ్రామంలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేసిన కుటుంబాలకు పూర్తిస్థాయిలో రేషన్ బియ్యం అందడం లేదు. దీంతో రేషన్ బియ్యం కోసం ఎదురు చూస్తున్న నూతన కార్డుదారులు నిరాశకు గురవుతున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలో నూతన రేషన్ కార్డుదారులను ఎంపిక చేశారు. వీరిని అర్హులుగా నిర్ణయిస్తూ గ్రామసభలో తీర్మానం కూడా చేశారు.

36 కుటుంబాలకు రేషన్ బియ్యం మంజూరు..

గ్రామ సభ తీర్మానం అనంతరం వట్టిమర్తి గ్రామంలోని 135 కుటుంబాలకు అధికారులు, ప్రజాప్రతినిధుల రేషన్ కార్డులు మంజూరు చేస్తూ ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఫిబ్రవరి నెల నుంచి నూతన రేషన్ కార్డుదారులకు రేషన్ బియ్యం అందాల్సి ఉంది. కానీ 36 కుటుంబాలకు మాత్రమే ఈ నెల రేషన్ మంజూరయింది. మిగిలిన 99 కుటుంబాలకు రేషన్ కార్డుపై బియ్యం మంజూరు కాలేదు.



పేర్లు తొలగించకపోవడంతో..

నూతన రేషన్‌కార్డుల మంజూరు సమయంలో వివాహాలైన కూతుర్ల పేర్లు తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులో నమోదయి ఉండడం, వివాహమైన కుమారుల పేర్లు తమ తల్లిదండ్రుల రేషన్‌కార్డులో నమోదై ఉండడంతో సమస్యలు వస్తున్నట్లు తెలుస్తోంది. పాత రేషన్‌కార్డులో వీరి పేర్లు తొలగించపోవడంతో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులో వీరి పేర్లు ఉన్నప్పటికీ ఫిబ్రవరి నెల రేషన్ బియ్యం మంజూరు కాలేదు. రేషన్‌కార్డుల మంజూరుకు ముందు తమ తల్లిదండ్రుల రేషన్‌కార్డుల్లో వారి పేర్లు ఆన్‌లైన్‌లో తొలగించుకున్నట్లుయితే ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. అధికారులు సైతం ఈ విషయంపై పెద్దగా పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం రేషన్‌కార్డులు మంజూరైన వారికి రేషన్ బియ్యం మంజూరు కాని పరిస్థితి నెలకొంది. సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని తమకు రేషన్‌కార్డుల ద్వారా బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని నూతన రేషన్‌కార్డుల లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎడిట్ ఆప్షన్ వచ్చింది


చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామం ప్రజాపాలన సంక్షేమ పథకాల అమలుకు పైలెట్ గ్రామంగా ఎంపికయింది. ఈ గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డుదారుల పేర్లు వారి తల్లిదండ్రులతో కలిసి పాత రేషన్‌కార్డులో నమోదై ఉన్నాయి. దీంతో ఈ నెల రేషన్ బియ్యం రాలేదు. ప్రస్తుతం రేషన్ కార్డుల్లో ఎడిట్ ఆప్షన్ వచ్చినందున పాత రేషన్‌కార్డుల్లో నమోదైన పేర్లను తొలగించి నూతన రేషన్ కార్డుదారులకు బియ్యం వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటాం.

– కృష్ణనాయక్, చిట్యాల తహసీల్దార్

గంగమ్మ తల్లికి యాదవుల ప్రత్యేక పూజలు



వేడుకల్లో పాల్గొన్న యాదవులు



ఆలయంలో కొలువుదీరిన గంగమ్మ

నకిరేకల్ : సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో గల గంగమ్మ తల్లి ఆలయంలో యాదవులు ఆదివారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే పెద్దగట్టు జాతర ప్రారంభం సందర్భంగా గంగమ్మ తల్లి ఆలయంలో స్థానిక యాదవ కులస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి గొర్రెపోతులను బలిచ్చి పెద్దగట్టుకు పయనమవడం ఆనవాయితీగా వస్తోంది. నకిరేకల్ పట్టణంలోని యాదవులంతా ఆదివారం తెల్లవారుజామనే ఆలయం వద్దకు డోళ్ల మోత, బేరీలతో ప్రదర్శనగా వచ్చారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ యశబోని వెంకటేశం, స్థానిక మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ మట్టిపల్లి కవితావీరు, మాజీ వార్డు సభ్యులు కదిరె రమేష్, యశోబోయిన కిరణ్, సంఘం ప్రతినిధులు ఏర్పుల వెంకన్న, జంగిలి శంకర్‌య్య, ఏర్పుల లింగయ్య, కదిరె సైదులు, యల్లంల యాదయ్య, బొల్లం సత్తయ్య, మట్టిపల్లి శివ, ఏర్పుల రేణుక లింగయ్య, యశబోయిన వెంకన్న, చంటి, హరికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డీఐఈవోకు వినతి

నల్లగొండ: ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి విధులు ఇంటర్‌మీడియట్ బోర్డు కమిషనరేట్ నుంచి విడుదలైన జాబితా ప్రకారం కేటాయించాలని కోరుతూ ఆదివారం డీఐఈవో దస్రునాయక్‌కు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 తరఫున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు



పూజలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని 10వ వార్డు నీలగిరి కాలనీలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్నదానం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, కనగల్ మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, 10వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌నాయక్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలకు హాజరైన భక్తులు

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నార్కట్‌పల్లి : నల్లగొండ–వరంగల్–ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ సరూర్‌నగర్ బీజేపీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి నార్కట్‌పల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నకిరెకంటి మొగులయ్య, వనం అంజయ్య, పాల్వాయి భాస్కర్‌రావు, కొరివి శంకర్, మెడబోయిన శ్రీనివాస్, మునుకుంట్ల గణేశ్, తరాల శ్రీనివాస్, వడ్డెగోని రామలింగం, నడింపల్లి శ్రవణ్‌కుమార్, అంశాల అనిల్, బండ మధుకర్‌రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాటికల్‌లో..

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బడిగె సైదులు, చినేని జాని, గుడుగంట్ల సాయన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, గర్రె మురళి, జిల్లా ఢాకయ్య, పుట్ట వెంకన్న, పందాల సైదులు తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సరూర్‌నగర్ కార్పొరేటర్ శ్రీవాణి

చిట్యాల మండలంలో..

చిట్యాల : బీజేపీ మద్దతు ఇస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న, మైల పరమేష్, నర్సింహ, పొట్లపల్లి నర్సింహగౌడ్, బొడిగె లక్ష్మయ్య, గరిషె నరేష్, పెద్దగోని అంజన్, లింగస్వామి, మైల సురేష్, అరవింద్, సురేష్, నవీన్, చందు, సైదులు, వినోద్ పాల్గొన్నారు.

కేతేపల్లిలో బీజేపీ నాయకుల ప్రచారం

కేతేపల్లి: నల్లగొండ–వరంగల్– ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆదివారం కేతేపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బీజేపీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, నాయకులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, ఎ.అనిత, తాడోజు నర్సింహాచారి, కూరెళ్లి వెంకటేశ్వర్లు, చెరుకు రోషయ్య, రాచకొండ శ్రీను, సమ్మెట విజయలక్ష్మి, కంచర్ల రాము, పద్మ పాల్గొన్నారు.

'జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్'

మిర్యాలగూడ టౌన్ : పేద, మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో నాడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం 11 మందితో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సభలో సంఘం డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, నాయకులు జగన్, మునీ, తరుణ్‌కుమార్, ఈశ్వర్, కల్యాణ్ తదితరులున్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గోపాలం శ్రీమన్నారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో గల నవజ్యోతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో మూర్ఛ, పక్షవాతం రోగులకు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 260మందికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం దాత పాదూరి రామ్‌సుశీల్‌రెడ్డి, ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి, సాధినేని శ్రీనివాస్ రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జేవీవీ ప్రతినిధులు పాదూరి రమణారెడ్డి, సత్యనారాయణరావు, కోమలి, శోభారాణి, మహిత, నసిమా, పావని, గౌతం, శ్రీనాథ్, రంగా, కృష్ణమూర్తి, కృష్ణారావు తదితరులున్నారు.

శంకరానంద ఆశ్రమంలో రుద్ర మహాయజ్ఞం



హోమం చేస్తున్న పండితులు



సందేశాన్నిస్తున్న స్వామీజీ

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని శంకరానంద ఆశ్రమ షష్టమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరానందగిరి మహారాజ్ స్వామీజీ నాగసాధు పరంపర మాట్లాడుతూ లోక కల్యాణం కోసం రుద్ర మహాయజ్ఞములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీశైలం మౌన స్వామి ఆశ్రమ పీఠాధిపతి శివ స్వామిచాముండేశ్వరి మాత ఆశ్రమ పీఠాధిపతి లక్ష్మణ్ స్వామీజీ సత్యనారాయ స్వామిజీ భక్తులకు సందేశాన్నిచ్చారు. ఈ వేడుకల్లో పెరిక ఉమామహేశ్వర్, పడిదల నవీన్ కుమార్, రమేష్ రెడ్డి, నగేష్ జనార్దన్‌రెడ్డి, దుర్గ, కిరణ్ గణేశ్ ఉపేందర్, జీవిటి, వెంకన్న, మహేష్ సురేష్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

నకిరేకల్ : పట్టణంలోని ఏవీఎం ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి జటావత్ కృష్ణుడు జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, పీడీలు నిమ్మల శంకర్‌గౌడ్, ఉపేందర్ ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 17 నుంచి 20 వరకు జరగబోయే జాతీయస్థాయి అంతర్ జిల్లా జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీల్లో కృష్ణుడు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి కృష్ణుడును ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య అభినందించారు.



విద్యార్థి కృష్ణుడును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ స్వప్నారెడ్డి

ఇంధనం పొదుపుగా వాడుకోవాలి

నల్లగొండ టౌన్ : పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఇంధనం పొదుపుగా వాడాలని ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ (ఐఓసీఎల్) జిల్లా సేల్స్ ఆఫీసర్ బి.దిలీప్‌నాయక్ అన్నారు. ఆదివారం కేంద్ర మినిస్ట్రీస్ ఆఫ్ పెట్రోలియం సహజ వనరుల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని రామగిరి ఇండేన్ గ్యాస్ కార్యాలయం నుంచి గడియారం సెంటర్ మీదుగా సాక్ష్యం–2024–25 వాక్ దాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణం, స్థిరమైన ఇంధనం సమకూర్చే నిర్దేశాలను చేయాలన్నారు. కార్యక్రమంలో ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, సిబ్బంది, డెలివరీ బాయ్స్ పాల్గొన్నారు.



నల్లగొండ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, డీలర్లు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునుగోడు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



చిట్యాల: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మునుగోడు : మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.

ఉరుమడ్ల పాఠశాలలో..

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల జెడ్పీహెచ్ఎస్‌లో 1997–98 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడబోయిన మల్లయ్య, ఉయ్యాల చంద్రశేఖర్, కుంభం ప్రభాకర్, ఐతరాజు లక్ష్మయ్య, సుంకరి వెంకన్న, అయితగోని నర్సింహ, బాలగోని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులతో ఆర్టీసీ బస్‌స్టేషన్ కళకళ



ప్రయాణికులతో కళకళలాడుతున్న నకిరేకల్ బస్‌స్టేషన్

నకిరేకల్ : ఆర్టీసీ బస్ సర్వీసులు, ప్రయాణికులు రాక నిరాధరణకు గురైన నకిరేకల్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు పూర్వ వైభవం తెచ్చేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. వసతులు సరిగా లేని ఈ బస్ స్టేషన్‌ను పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించారు. బస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. మరుగుదొడ్లు, నీటి వసతి, రోడ్డు నుంచి బస్సులు లోపలికి సాఫీగా వచ్చేలా రోడ్డును చదును చేశారు. ప్రయాణికులు కూర్చుకునేందుకు 14 సిమెంట్ బెంచీలను స్థానిక 4వ వార్డులోని ప్రముఖుల సహకారంతో ఏర్పాటు చేశారు. బస్ స్టేషన్ లోపల స్థానిక మహింద్ర భవాని ఎలక్ట్రికల్స్ వారు ఐదు ఫ్యాన్లు అమర్చారు.. ఆర్టీసీ అధికారుల చొరవతో బస్ స్టేషన్‌కు వివిధ ఆర్టీసీ డిపోలకు చెందిన బస్ సర్వీస్‌లు ప్రతిరోజు 100 నుంచి 120 వరకు వచ్చి వెళుతున్నాయని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నకిరేకల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రయాణికులతో కళకళలాడుతోంది..

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 28వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పాఠశాలలో సంప్రదించాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం(ఏఐకేఎంఎస్)జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గజ్జి రవి, బూరుగు సత్తయ్య, పెరక మల్లయ్య, కోనేటి ఎలయ్య, గద్దపాటి అంజయ్య, దండెంపల్లి అంజయ్య, రాములు, పరమేష్, లక్ష్మి, సరిత ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కబడ్డీలో శాలిగౌరారం జట్టుకు ద్వితీయ స్థానం



క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

శాలిగౌరారం : 'మిషన్ పరివర్తన్–యువతేజం' కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్‌శాఖా ఆధ్వర్యంలో శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో శాలిగౌరారం జట్టు కబడ్డీలో జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. శాలిగౌరారం జట్టుకు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో శాలిగౌరారం ఎస్ఐ సైదులు, విజయ్‌కుమార్, జ్యోతి, అంజయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

రేషన్ అక్రమాలను అరికడతాం

మర్రిగూడ : రేషన్‌షాపుల్లో అక్రమాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రేషన్‌షాపుల్లో ప్రజలు వేలిముద్రలు వేసి రేషన్ బియ్యం తీసుకెళ్లాలే తప్ప, డీలర్ వద్దే రేషన్ బియ్యం ఉంచకూడదన్నారు. రేషన్ డీలర్లపై రెండు పర్యాయాల కంటే ఎక్కువమార్లు కేసు నమోదయితే డీలర్‌షిప్ రద్దుకు వెనుకాడే ప్రసక్తి లేదన్నారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్లుప్తంగా

పిల్లలకు ఉచితంగా గుండె పరీక్షలు



గుండె పరీక్షలు చేస్తున్న వైద్యుడు

నల్లగొండ టౌన్ : నల్లగొండలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆదివారం రెయిన్‌బో ఆస్పత్రి హైదరాబాద్ వైద్యుల ఆధ్వర్యంలో పిల్లలకు ఉచితంగా గుండె పరీక్షల శిబిరం నిర్వహించారు. 100 మంది పిల్లలకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కోనేటి నాగేశ్వర్‌రావు, గణపతి సుబ్రహ్మణ్యం, దామర యాదయ్య, సిద్ధ నాగేశ్వరరావు, డాక్టర్ పుల్లారావు, ప్రవీణ్, విజయ్ కుమార్, ఏవీఎస్ శ్రీనివాసరావు, జిల్లా దైవదీనం, అనితారాణి, వసంతకుమారి, రాజేశ్వరి, కీర్తిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో ఉన్న రిటైర్డు ఉద్యోగల సంఘం భవనంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు వంటల రామలింగయ్య, శివకోటి ఆంజనేయులు తెలిపారు. హన్మకొండలోని శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి వారు కంటి పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న గిరిజనులు

మర్రిగూడ : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను మండలంలోని అజ్జిలాపురం గ్రామంలో గిరిజనులు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన భోగ్‌బండార్ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మెగావత్ చందునాయక్, లక్ష్మణ్, బావోజి, రమేష్, యాదగిరి, లాలు, కిషన్, రాందాస్, వేణుకుమార్, శివ, కృష్ణ, సక్కు, రవి, మహేందర్, రాజు, పరమేష్, శంకర్, సురేష్, చంటి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



చిట్యాల: ఆర్థికసాయం అందజేస్తున్న టెర్రిగోల్డ్ వర్కర్స్

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేపూరి బాబురావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఆ గ్రామానికి చెందిన టెర్రి గోల్డ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు రూ.26,100 సేకరించి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మర్రి తిరుమల్‌రెడ్డి, నూతి వెంకటేశం, ఆవుల జానయ్య, ఆనగంటి సైదులు, జిల్లా రాంబాబు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం గ్రామానికి చెందిన గట్టిగుండ్ల భిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. భిక్షమయ్య కుమారుడు యాదగిరితోపాటు పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.11 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తేలకంటిగూడెం మాజీ సర్పంచ్ బోగారి రాంబాబు, జినుకుంట్ల నాగరాజు, పెద్దింటి నవీన్‌రెడ్డి, శేఖర్, రాజు, కొండల్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి విరాళం



చెక్కు అందజేస్తున్న పద్మాజానకిరామ్‌రెడ్డి

నకిరేకల్ : పట్టణంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి దివంగత రిటైర్డు బ్యాంక్ అధికారి కందాల భద్రారెడ్డి కూతురు బద్దం పద్మ జానకిరామ్‌రెడ్డి ఆదివారం రూ.లక్ష 116 విరాళం చెక్కును భవన నిర్మాణ కమిటీ చైర్మన్ కందాల పాపిరెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు వీరమల్ల రవీందర్, పోతుల వెంకటనారాయణ, రాముల, శివకోటి ఆంజనేయులు ఉన్నారు.

'నర్సిరెడ్డికి మద్దతు'

నల్లగొండ : ఖమ్మం – వరంగల్ – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు (టీజీజేఎల్ఏ 475) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.